డిజిటల్ మోసాలు ఏడింతలు

- రెండేళ్లలో అమాంతం పెరుగుదల
- గతేడాది 36వేల బ్యాంకింగ్ మోసాలు
- క్లెయిం చేయని రూ.78,213 కోట్ల డిపాజిట్లు
- ఆర్‌బిఐ వార్షిక నివేదికలో వెల్లడి

ముంబయి : బ్యాంకింగ్ రంగంలో ప్రతీ ఏడాది ఆర్థిక మోసాలు ఎక్కువ అవుతున్నాయని ఆర్‌బిఐ వెల్లడించిన గణంకాల్లో తేలింది. ముఖ్యంగా సైబర్ మోసాలకు అడ్డూ అదుపు లేకుండా పెరుగుతున్నాయి. ఆర్థిక సంవత్సరం 2023-24లో బ్యాంకింగ్ మోసాలు రికార్డ్ స్థాయిలో 36,075కు చేరాయి. 2021-22లో ఈ కేసుల సంఖ్య 9,046, 2022-23లో 13,564గా చోటు చేసుకున్నాయి. వీటితో పోలిస్తే గత ఆర్థిక సంవత్సరంలో జరిగిన మోసాలు దాదాపు 300 శాతం ఎక్కువగా నమోదయ్యాయి. అయితే.. మోసాలు పెరిగినప్పటికీ.. ప్రజలు పోగొట్టుకున్న సొమ్ము విలువ మాత్రం తగ్గడం కొంత ఊరట కల్పించే అంశం. 2021-22లో ప్రజలు రూ.45,358 కోట్ల సొమ్ము కోల్పోగా.. 2022-23లో రూ.26,127 కోట్లు, 2023-24లో రూ.13,930 కోట్లకు తగ్గింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) గురువారం తన వార్షిక నివేదికను వెల్లడించింది. ఆ వివరాలు..

రూ.1457కోట్ల ఆన్‌లైన్ మోసాలు..

గత రెండేళ్లలో మొత్తం సైబర్ మోసాలు 700 శాతం పెరిగినప్పటికీ.. వీటిలో నష్టపోయిన సొమ్ము 46.7 శాతానికి తగ్గడం విశేషం. "గడిచిన మూడేళ్లలో ప్రయివేటు రంగ బ్యాంక్‌ల్లో ఎక్కువ మోసాలు జరగ్గా.. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ప్రజలు ఎక్కువ సొమ్ము నష్టపోయారు. డిజిటల్ పేమెంట్స్ విభాగంలో అధిక సంఖ్యలో మోసాలు జరిగితే, రుణ విభాగంలో అధిక మొత్తంలో మోసగాళ్లు నగదు కాజేశారు. 2021-22లో 3,596 కార్డ్, ఆన్‌లైన్ మోసాలు జరిగితే, 2023-24లో ఆ సంఖ్య 29,082కు పెరిగింది. ఈ తరహా మోసాల వల్ల కోల్పోయిన మొత్తం గడిచిన రెండేళ్లలో రూ.155 కోట్ల నుంచి రూ.1,457 కోట్లకు పెరిగింది. గడిచిన రెండేళ్లలో మోసం జరిగిన తేదీకి, గుర్తించడానికి మధ్య చాలా సమయం పట్టింది." అని ఆర్‌బిఐ విశ్లేషించింది.

ఆర్‌బిఐ వద్ద రూ.70 లక్షల కోట్లు

ఆర్థిక సంవత్సరం 2023-24లో బ్యాలెన్స్ షీట్ 11.08 శాతం పెరిగి రూ.70.47 కోట్ల నిల్వలు ఉన్నాయని ఆర్‌బిఐ వెల్లడించింది. 2023 మార్చి నాటికి కేంద్ర బ్యాంకు వద్ద రూ.63.45 లక్షల కోట్ల బ్యాలెన్స్ షీటు ఉంది. 2024 మార్చితో ముగిసిన ఏడాదిలో ఆర్‌బిఐ నికర ఆదాయం రూ.2.11 లక్షల కోట్లుగా ఉంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ ఆదాయం రూ.87,420 కోట్లుగా నమోదయ్యింది. గత ఆర్థిక సంవత్సరంలో విదేశీ పెట్టుబడులు 13.90 శాతం, బంగారం (డిపాజిట్లు, తాకట్టు రూపంలో) 18.26 శాతం, రుణాలు, అడ్వాన్సులు 30.05 శాతం చొప్పున పెరిగాయి. దీనివల్ల బ్యాలెన్స్ షీట్‌లో ఆస్తుల విలువ అమాంతం పెరిగిందని ఆర్‌బిఐ తమ నివేదికలో వెల్లడించింది. అదే విధంగా కరెన్సీ నోట్ల జారీ 3.88 శాతం, డిపాజిట్లు 27శాతం, ఇతర అప్పులు 92.57 శాతం పెరిగాయని తెలిపింది. గతంలో ఎప్పుడూ లేనంతగా 2023-24కు గాను రూ.2.11 లక్షల కోట్ల డివిడెండ్‌ను కేంద్రానికి చెల్లించడానికి ఇటీవల ఆర్‌బిఐ బోర్డు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. 2022-23లోని రూ.87,416 కోట్లు డివిడెండ్‌తో 140 శాతం అదనం. బ్యాలెన్స్ షీట్ పెరిగిన కారణంగా డివిడెండ్ మొత్తాన్ని పెంచినట్లు ఆర్‌బిఐ తన రిపోర్ట్‌లో వెల్లడించింది. గత ఆర్థిక సంవత్సరంలో ఎవరూ క్లెయిమ్ చేయని డిపాజిట్లు 26 శాతం పెరిగి రూ.78,213 కోట్లకు చేరాయి. పదేళ్ల కంటే ఎక్కువ కాలం క్లెయిమ్ చేయని డిపాజిట్లను బ్యాంకులు ఆర్‌బిఐకి చెందిన డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస (డిఇఎ) నిధికి బదిలీ చేస్తాయి.

సూళ్లూరుపేట ఘటన దారుణం

- మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గజ్జల లక్ష్మి

ప్రజాశక్తి - సూళ్లూరుపేట

స్నేహితుడిని కట్టేసి, యువతిపై అత్యాచారం చేసిన ఘటనపై మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్‌పికి ఫోన్ చేసి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు చేపట్టాలని, బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించాలని కోరారు.

జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్‌తో మాట్లాడుతూ యువతికి ప్రభుత్వ వసతి సదుపాయం కల్పించి, కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. వివరాల్లోకి వెళ్తే... నెల్లూరు జిల్లాకు చెందిన యువతీ యువకులు తిరుపతిలోని ఓ ప్రయివేటు కంపెనీలో ఉద్యోగం చేస్తూ సహజీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం యువతి పుట్టినరోజు కావడంతో కొరిడి శివాలయానికి వెళ్దామని యువకుని స్నేహితులు ఎడుమలై, బాలాజీ నమ్మబలికారు. పులికాట్ తీరం వైపు బయలుదేరిన స్నేహితులు దామరాయ వద్దకు వెళ్లగానే చొక్కాతో యువకున్ని కట్టేశారు. బాలాజీ కాపలా ఉండగా యువతిని ఏడుమలై బెదిరించి అత్యాచారం చేశాడు.

పాలస్తీనాలో మానవ హననాన్ని ఆపండి

- రాష్ట్రపతికి జెవివి లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాలస్తీనాలో ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న మానవ హననాన్ని నిలువరించేందుకు భారత ప్రభుత్వం చొరవ తీసుకోవాలని జనవిజ్ఞాన వేదిక డిమాండ్ చేసింది. ఇజ్రాయిల్ దమనకాండను ఆపేందుకు అంతర్జాతీయ సమాజంతో కలిసి క్రియాశీలంగా జోక్యం చేసుకోవాలని కోరింది. ఈ మేరకు గురువారం జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ గేయానంద్, కుర్రా రామారావు.. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాశారు. పాలస్తీనాలో వేలాదిమంది చిన్నపిల్లలు, మహిళలు, సాధారణ పౌరులు, డాక్టర్లు, నర్సులు, జర్నలిస్టులు, ఎయిడ్ వర్కర్లు, అంతర్జాతీయ సంస్థల సిబ్బంది ఈ యుద్ధంలో మరణించారని, తక్షణం యుద్ధాన్ని ఆపేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సహాయక శిబిరాల్లో తల దాచుకుంటున్న నిస్సహాయ పౌరులపై యుద్ధ విమానాలతో, ట్యాంకులతో దాడి చేస్తూ, అన్ని అంతర్జాతీయ సూత్రాలను ఉల్లంఘిస్తున్న ఇజ్రాయిల్‌ను కట్టడి చేయాల్సిన అవసం వుందన్నారు. రాఫాపై దాడిని తక్షణం ఆపాలని అన్నారు. గత వారంలో, అంతర్జాతీయ న్యాయస్థానం, తక్షణం ఈ యుద్ధాన్ని ఆపాలని చెప్పిందని, ఈ ఆదేశాన్ని అమలు చేసేలా సెక్యూరిటీ కౌన్సిల్‌పై ఒత్తిడి తేవడంలో భారతదేశం తగిన పాత్ర వహించాలని లేఖలో రాష్ట్రపతిని కోరారు. అమెరికా మద్దతుతోనే, ఇజ్రాయిల్ మానవ హననానికి పాల్పడుతోందని, ఈ దుశ్చర్యను నిలువరించేందుకు భారత్ చొరవ తీసుకోవాలన్నారు.

వెలువడినది

సాంస్కృతిక రంగంలో కర్తవ్యాలు

వెల : రూ. 100

ఇటీవల సాంస్కృతిక రంగంపై విస్తృతంగా చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. ఆ చర్చలకు ఉపయోగపడే విధంగా ఆ రంగంలోని ప్రముఖులు రాసిన ముఖ్యమైన వ్యాసాలు, డాక్యుమెంట్స్ కూర్పుతో ఈ పుస్తకాన్ని రూపొందించడం జరిగింది. సాంస్కృతిక రంగాన్ని వివిధ కోణాలలో లోతుగా పరిశీలించిన విలువైన స్టడీమెటీరియల్ ఈ పుస్తకంలో లభిస్తుంది. వామపక్ష శ్రేణులు, అభ్యుదయ, సామాజిక కార్యకర్తలు, సాంస్కృతిక రంగంలో పనిచేసే వారందరికీ కూడా ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుంది.

ప్రతులకు : ప్రజాశక్తి బుక్‌హౌస్ - 9490099059

తిరుమలకు చేరుకున్న అమిత్ షా

ప్రజాశక్తి -తిరుమల

శ్రీవారిని దర్శించుకోవడానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా గురువారం తిరుమలకు చేరుకున్నారు. వకుళమాత నిలయం అతిథిగృహం వద్ద అధికారులు ఆయనకు స్వాగతం పలికి బస ఏర్పాట్లను చేశారు. రాత్రికి అక్కడే బస చేసి శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారు. అమిత్ షా పర్యటన సందర్భంగా తిరుమల తిరుపతిలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేశారు.

ఎన్ఎస్‌యుఐ నేత దారుణహత్య

ప్రజాశక్తి - హిందూపురం

శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురానికి చెందిన ఎన్ఎస్‌యుఐ నాయకులు సంపత్ రాజ్ (25) దారుణహత్యకు గురయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. హిందూపురం పట్టణానికి చెందిన సంపత్‌రాజ్ న్యాయవాది వృత్తితో పాటు కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘం జాతీయ కార్యదర్శిగా ఉన్నారు. ప్రస్తుతం కేరళ రాష్ట్రం ఎన్ఎస్‌యుఐ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. బుధవారం రాత్రి తన స్నేహితులతో కలిసి హిందూపురం పట్టణంలో సంపత్‌రాజ్ గడిపారు. ఆయన మృతదేహం గురువారం ఉదయం ధర్మవరం చెరువులో లభ్యమైంది. రెండు నెలల క్రితం హిందూపురంలో ఓ న్యాయవాది, సంపత్ రాజ్‌ల మధ్య భూ వివాదం గొడవకు దారితీసినట్లు సమాచారం. అప్పటినుంచి ఈ వివాదం కొనసాగుతూనే ఉంది. ఈ వ్యవహారంలోనే సంపత్‌రాజ్‌ను ఆ న్యాయవాది హత్య చేసి ఉంటారని మృతుని తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ సిఐ తెలిపారు. ఘటనా స్థలాన్ని ధర్మవరం డిఎస్‌పి శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాథమిక సమాచారం మేరకు సంపత్ రాజ్‌ను ఎక్కడో హత్య చేసి ధర్మవరంలో మృతదేహాన్ని పడవేసినట్లు తెలుస్తోందన్నారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి మృతదేహాన్ని తరలించారు. సంపత్ రాజ్ హత్యను ఖండిస్తు హిందూపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఎన్ఎస్‌యుతో పాటు పలు విద్యార్థి, దళిత సంఘాల నాయకులు హత్యను ఖండించారు.

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: 11వ అంతస్తు, టవర్-ఎ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావ్ కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబయి-400013.
బ్రాంచి ఆఫీసు: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నం.: 54-15-4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గల్లేరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎన్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008.

స్థిరాస్తి అమ్మకం కొరకు ప్రకటన
(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1)తో చదువబడే రూల్ 8(6) క్రింద)
ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)& రూల్ 9(1)తో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత మరియు/లేదా సహ-రుణగ్రహీత, లేదా ప్రత్యేంచి వారి చట్టబద్ధ/ప్రతినిధులు (రుణగ్రహీతలు)కు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్‌ఎఫ్‌ఎల్)**కు తాకట్టుపెట్టబడినవి. వాటిని టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క అధీకృత అధికారిచేత స్వాధీనంచేసుకోబడినవి. దిగువ పేర్కొన్న రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బకాయి మొత్తాలను రికవరీచేయుట కొరకు **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" మరియు "రీకోర్స్ లేకుండా"** ప్రాతిపదికన **19.06.2024న విక్రయించబడుతుంది.** రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకం యొక్క ఏదేని వాయిదా/అమ్మకం కొనసాగింపలేకపోవుట యొక్క గైర్హాజరులో, సదరు సెక్యూర్డ్ అసెట్/ ఆస్తి **సదరు 19.06.2024న మ॥ 2.00గం.లకు ఇ-వేలం** ద్వారా విక్రయించబడుతుంది. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు యొక్క డిమాండ్ డ్రాఫ్ట్ కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను **18.06.2024న** లేదా ముందుగా సా॥ **5.00గం.**లలోగా బ్రాంచి చిరునామా: 'టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నం.54-15-4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గల్లెరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎన్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలుచేయవలెను.
సెక్యూర్డ్ అసెట్/ స్థిరాస్తి యొక్క అమ్మకం అనునది ఇందు క్రింద వివరించిన సంక్షిప్త వివరాల ప్రకారం "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే షరతు"పై విక్రయించబడుతుంది.

క్ర. సం	రుణ ఖాతా నం. మరియుబ్రాంచి	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతల/చట్టబద్ధ వారసుల/చట్టబద్ధ ప్రతినిధుల/హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తాలు	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా విధానం
1.	TCHHF04 56000100 084513 & TCHHF04 56000100 067559	శ్రీ గొట్టపు వేణుగోపాల్ నాయుడు, శ్రీమతి వాడెరేవు రోహిని, శ్రీసాయి సర్వీసెస్	బకాయి రూ.26,58,426/- మరియు అగ్రిమెంట్ నం. టిసిహెచ్‌హెచ్‌ఎఫ్0456000100067559 క్రింద చెల్లించవలెను మరియు బకాయి రూ.1,48,20,969/- మరియు అగ్రిమెంట్ నం. టిసిహెచ్‌హెచ్‌ఎఫ్0456000100084513 క్రింద చెల్లించవలెను, పూర్తిగా రూ.1,74,79,395/- & 13.04.2022.	రూ.1,75,00,000/- (రూపాయలు ఒక కోటి డెబ్బై ఐదు లక్షలు మాత్రమే)	రూ.17,50,000/- (రూపాయలు పదిహేడు లక్షల యాభై వేలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి వివరణ: విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం సబ్-డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధుల్లో చినవాల్తేర్ గ్రామం యొక్క సర్వే నం.36 పరిధిలో కవరుఅయిన డోర్ నం.4-21-30, అసెస్మెంట్ నం. 32753, వాటర్ టాక్స్ అసెస్మెంట్ నం. 35111, ఎలక్ట్రిసిటీ సర్వీస్ నం.13638, 25143, 81869, 223672, 223673 గల 2250చ.అ.ల నిర్మాణ ఏరియాతో ఆర్‌సిసి బిల్డింగ్‌తోపాటు 250చ.గ.లు లేదా 209.03చ.మీ.ల విస్తీర్ణపు సైటు మొత్తం. **సరిహద్దులు: తూర్పు:** కె. అప్పారావు ఇల్లు-75'అ.లు, **పడమర:** కె. పొలిరెడ్డి & డి. వరలక్ష్మి ఇల్లు-75'అ.లు, **ఉత్తరం:** మున్సిపల్ రోడ్-3.0'అ.లు, **దక్షిణం:** మున్సిపల్ రోడ్-30'అ.లు.
గమనిక: టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ (ఎస్ఎ/8/2023) పై రుణగ్రహీతచేత దాఖలుచేయబడిన ఎస్ఎ అనునది, డిఆర్‌టి, విశాఖపట్నం సమక్షంలో పెండింగ్‌లో ఉంది, టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ పై స్టే ఆర్డర్ లేదు, సదరు విషయంలో టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ (ఎస్ఎ దైరి నం.1753/2022) పై థర్డ్ పార్టీ ద్వారా ఎస్ఎ ఫైల్‌చేయబడినది డిఆర్‌టి, విశాఖపట్నం సమక్షంలో పెండింగులో ఉంది, సదరు విషయంలో టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ పై స్టే ఆర్డర్ చేయబడలేదు.

క్ర. సం	రుణ ఖాతా నం. మరియుబ్రాంచి	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతల/చట్టబద్ధ వారసుల/చట్టబద్ధ ప్రతినిధుల/హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తాలు	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా విధానం
3.	10626638	శ్రీ ప్రదీప్ కుమార్ శర్మ, శ్రీమతి పూనా శర్మ	రూ.8,88,149/- (రూపాయలు ఎనిమిది లక్షల ఎనభై ఎనిమిది వేల నూట నలభై తొమ్మిది మాత్రమే) & 12.12.2022.	రూ.9,95,000/- (రూపాయలు తొమ్మిది లక్షల తొంభై ఐదు వేలు మాత్రమే)	రూ.99,500/- (రూపాయలు తొంభై తొమ్మిది వేల ఐదు వందలు మాత్రమే)	భౌతికం

స్థిరాస్తి వివరణ: రిజిస్టర్డు సేల్ డీడ్ నం. 2180/2019 ఆధారంగా శ్రీ ప్రదీప్ కుమార్ శర్మ పేరున ఉన్న, విశాఖపట్నం జిల్లా, భీమవరం సబ్-రిజిస్ట్రేషన్ పరిధి, విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలం, బుడ్డివలస గ్రామం, బాబిరాజు తాల్లవలస పంచాయతి యొక్క సర్వే నం.55/1పి ద్వారా కవరుచేయబడిన ఎల్.పి.నం.30/2018, తేది: 11.04.2018 ఆధారంగా వుదాచే ఆమోదించబడిన "పెరం ఆదిత్య లహరి" బ్లాక్-ఇ లో ప్లాట్ నం.77, 200చ.గ.లు (లేదా) 167.22చ.మీ.ల విస్తీర్ణంతో ఖాళీ సైటు యొక్క ఆస్తి మొత్తం భాగం మరియు సరిహద్దులు: **సరిహద్దులు: తూర్పు:** ఎల్.పి.నం.87/2017 లో ప్లాట్ నం.149, **దక్షిణం:** ప్లాట్ నం.78, **పడమర:** 40అ.లు లేఔట్ రోడ్, **ఉత్తరం:** ప్లాట్ నం.76. **కొలతలు: తూర్పు:** 30అ.లు (లేదా) 9.144మీ.లు, **దక్షిణం:** 60అ.లు లేదా 18.288మీ.లు, **పడమర:** 30అ.లు లేదా 9.11మీ.లు, **ఉత్తరం:** 60అ.లు లేదా 18.288మీ.లు.

క్ర. సం	రుణ ఖాతా నం. మరియుబ్రాంచి	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతల/చట్టబద్ధ వారసుల/చట్టబద్ధ ప్రతినిధుల/హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తాలు	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా విధానం
7.	9556128	శ్రీ సత్యనారాయణ సలాది, వెంకట లక్ష్మి సలాది	రూ.2,11,81,849/- (రూపాయలు రెండు కోట్ల పదకొండు లక్షల ఎనభై ఒక వేల ఎనిమిది వందల నలభై తొమ్మిది మాత్రమే) & 20.05.2023	రూ.3,25,00,000/- (రూపాయలు మూడు కోట్ల ఇరువై ఐదు లక్షలు మాత్రమే)	రూ.32,50,000/- (రూపాయలు ముప్పై రెండు లక్షల యాభై వేలు మాత్రమే)	లాంఛన ప్రాయం

స్థిరాస్తి వివరణ: శ్రీ సలాది సత్యనారాయణ పేరున ఉన్న విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిల్లో వాల్తేర్ వార్డు యొక్క టి.ఎస్.నం.52/1బి/1ఎ, బ్లాక్ నం.4 ద్వారా కవరుఅయిన ఎల్.పి.నం.11/1948 ఆఫ్ డిటిపి తేది 24.12.1948 ఆధారంగా ఆమోదిత లేఔట్ యొక్క ప్లాట్ నం.20 యొక్క భాగంగా డోర్ నం.8-1-63/29/1, ఆస్తి పన్ను అసెస్మెంట్ నం. 100002/71524, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నం. 112213ఎ304 297177తోగల దానిపై ఎ.సి.సి.షీట్ షెడ్‌తోపాటు 600చ.గ.లు లేదా 501.678చ.మీ.ల విస్తీర్ణపు సైటు యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** పెదవాల్తేర్ గ్రామానికి పోవు రోడ్డు, **పడమర:** చిల్ల వీర వెంకట సీతారామ్ రెడ్డి& ఇతరులకు చెందిన మిగతా సైటు, **ఉత్తరం:** డాక్టర్స్ కాలనీకి పోవు 50అ.ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** కరకచెట్టు రోడ్.

వేలం వద్ద వ్యక్తిగతంగా వారి బిడ్స్‌ను దాఖలుచేయవలసిందిగా సర్వజనులను ఆహ్వానింపబడుచున్నది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 15 రోజుల్లోగా తదుపరి వడ్డీతో బకాయి మొత్తాలను చెల్లించుటకు రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలుకు ఇది చివరి అవకాశం ఇవ్వబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, షెడ్యూలు ప్రకారం స్థిరాస్తి విక్రయించబడుతుంది. పై చెప్పినట్లు బకాయి మొత్తాలును వడ్డీ, ఖర్చులు (అమ్మకపు ధరతో కలిపి) అధీకృత అధికారికి చెల్లించిన లేదా వేలం తేదీకి ముందు రుజువుతో అట్టి సెక్యూర్డ్ డెట్ మొత్తాలుతో సంతృప్తిచెందిన టెందరు నిలిపివేయబడుతుంది.
ఈ అమ్మకంతో సంబంధించి ప్రదర్శించుటకు ఎవరినీ డ్యూటీలో పెట్టబడదు మరియు ఏదేని ఆఫర్‌ను స్వీకరించబడదు, విక్రయించబడు స్థిరాస్తి అమ్మకంలో ఆసక్తి కనబరచరు.
అమ్మకం అనునది, ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లో ప్రచురించిన షరతులు మరియు దిగువ తదుపరి షరతుల ప్రాతిపదికన ఉంటుంది.
గమనిక: ఆస్తుల ఇ-వేలం పోర్టల్ http://bankauctions.in/ ద్వారా 19.06.2024న మ॥ 2.00గం.ల నుండి మ॥ 3.00గం.ల మధ్య ప్రతిసారి 10నిమిషాల అపరిమిత పొడిగింపుతో చేపట్టబడుతుంది.
నియమాలు& షరతులు: 1. ఇందు దిగువ షెడ్యూలులో చూపిన వివరాలు క్రింది సంతకందారుకు తెలిసినంత వరకు చూపబడినవి, కాని ఈ ప్రకటనలో ఏవేని తప్పులు, లోపాలకు క్రింది సంతకందారు జవాబు దారు కారు. బిడ్ మొత్తం లేదా బిడ్డరుగా, ఏవేని వివేదాలు ఉత్పన్నమైనచో, అధీకృత అధికారి నిర్ణయం మేరకు స్థిరాస్తిని తిరిగి వేలం వేయబడుతుంది. **2. స్థిరాస్తిని రిజర్వు ధర కంటే తక్కువ ధరకు విక్రయించబడదు. 3.** బిడ్ పెంపుదల మొత్తాలు రూ.10,000/- (రూపాయలు పది వేలు మాత్రమే). **4.** ఆస్తి కొనుగోలు కొరకు దాఖలుచేయబడిన బిడ్స్ అన్నింటితోపాటు **బ్రాంచి చిరునామా వద్ద చెల్లుబాటగునట్లు "టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్** రూపేనా పై పేర్కొన్న ధరావత్తును కలిగియుండవలెను. గెలుపొందని బిడ్డరుదారులకు వేలం ముగిసిన తరువాత డిమాండ్ డ్రాఫ్ట్ తిరిగి ఇచ్చివేయబడుతుంది. ధరావత్తు చెల్లింపులను ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్/ఐఎంపిఎస్ ద్వారా చెల్లించుట కొరకు, దయచేసి అధీకృత అధికారిని సంప్రదించగలరు. **5.** గరిష్ట బిడ్డరుదారున్ని గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడుతుంది, ఎప్పటీకీ వారు చట్టబద్ధంగా బిడ్ వేయుటకు అర్హత కలిగియుండవలెను మరియు బిడ్ వేసిన విలువ రిజర్వు ధర కంటే అధికంగా ఉండవలెను. గరిష్ట ధర పలికిన ఆఫర్‌ను ఆమోదించుట అనునది అధీకృత అధికారి అభిప్రాయం మేరకు ఉంటుంది. **6.** రికార్డు అయిన కారణాల కొరకు, అధీకృత అధికారి నిర్ణయం మేరకు అమ్మకం నిలిపివేయు/కొనసాగింపులేకపోవుట జరుగుతుంది. **7. స్థిరాస్తిని ముందస్తు అనుమతితో 11.06.2024న ఉ॥ 11గం.ల నుండి సా॥ 5.00గం.ల మధ్య చేపట్టవచ్చును. 8.** గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడిన వెంటనే, 24గం.ల్లోగా గెలుపొందిన బిడ్డరుదారు కొనుగోలుచేసిన మొత్తాలలో ధరావత్తు కలిపి, ఇరువై-ఐదు శాతంను అధీకృత అధికారికి డిపాజిట్‌చేయవలెను, మరియు డిఫాల్టి విషయంలో ఆస్తి అమ్మకం రద్దుచేసి, తాజా వేలం/ప్రైవేట్ ట్రీటీ ద్వారా విక్రయించబడుతుంది. **9.** పై విధంగా మొదటి చెల్లింపులు చేసి, తరువాత, కొనుగోలుచేసిన మొత్తాలలో మిగతా బ్యాలెన్స్ మొత్తాలను ఆస్తి అమ్మకం ఆమోదించిన తేది నుండి 15 రోజున లేదా ముందుగా అధీకృత అధికారికి చెల్లించవలసి ఉంటుంది. అట్టి 15వ రోజున ప్రత్యేకంగా ఆదివారం లేదా ఇతర సెలవుదినమేర్పడినచో, 15వ రోజుకు మరుసటి పనిదినమున పరిగణించవలెను. **10.** పై పేర్కొన్న కాలవ్యవధి లోగా చెల్లింపులుచేయుటలో విఫలం చెందినచో, ఆస్తిని తాజా వేలం/ ప్రైవేట్ ట్రీటీ ద్వారా అమ్మకం జరుపబడుతుంది. ధరావత్తుతో కలిపి డిపాజిట్‌చేసిన మొత్తాలు **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**చేత జప్తుచేయబడుతుంది మరియు డిఫాల్టిచెందిన కొనుగోలుదారు ఆస్తిపై అన్ని క్లెయింలను వదులుకుంటారు. **11.** ఏవేని రుణభారాల వివరాలు, **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** కు తెలిసినంత వరకు తెలియజేయబడినవి: పై పట్టిక ప్రకారం క్లెయింలు, తెలిసినవి పేర్కొనుట జరిగింది, ఆసక్తిగల బిడ్డరుదారు ఆస్తి పన్ను, విద్యుత్తు చార్జీలు మొ॥వాటితో చట్టబద్ధంగా చెల్లించాల్సిన ఏరియర్స్‌తోసహా ఆస్తిపై రుణభారాలకు సంబంధించి వారు స్వతంత్ర విచారణను జరుపుకోవలెను. **12.** ఏదేని ఇతర వివరాలు లేదా ఇ-వేలం ద్వారా ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తిగల బిడ్డరుదారులు సర్వీస్ ప్రొవైడర్, **మెసర్స్ 4క్లోజర్, బ్లాక్ నం.605-ఎ, 6వ అంతస్తు, మైత్రివనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500038** వారిని దీని కొ-ఆర్డినేటర్స్ శ్రీ అర్జిత్ కుమార్ దాస్, **8142000725, 8142000066, 8142000062, ఇ